## టీ20 వరల్డ్‌కప్ షెడ్యూల్

| తేదీ | మ్యాచ్‌లు | వేదిక | సమయం |
|---|---|---|---|
| జూన్ 2 | అమెరికాX కెనడా | డల్లాస్ | ఉ:6.00 |
| | వెస్టిండీస్X పపువా న్యుగినియా | గయానా | రా: 8.00 |
| జూన్ 3 | నమీబియా Xఒమన్ | బార్బడోస్ | ఉ: 6.00 |
| | శ్రీలంక Xదక్షిణాఫ్రికా | న్యూయార్క్ | రా: 8.00 |
| జూన్ 4 | అఫ్గానిస్థాన్X ఉగాండా | గయానా | ఉ: 6.00 |
| | ఇంగ్లండ్ Xస్కాట్లాండ్ | బార్బడోస్ | రా:8.00 |
| | నెదర్లాండ్స్X నేపాల్ | డల్లాస్ | రా: 9.00 |
| జూన్ 5 | భారత్ Xఐర్లాండ్ | న్యూయార్క్ | రా: 8.00 |
| జూన్ 6 | పపువా న్యుగినియా Xఉగాండా | గయానా | ఉ: 5.00 |
| | ఆస్ట్రేలియాX ఒమన్ | బార్బడోస్ | ఉ: 6.00 |
| | యూఎస్ఏ Xపాకిస్థాన్ | డల్లాస్ | రా:9.00 |
| | నమీబియాX స్కాట్లాండ్ | బార్బడోస్ | అ.రా: 12.30 |
| జూన్ 7 | కెనడా X ఐర్లాండ్ | న్యూయార్క్ | రా: 8.00 |
| జూన్ 8 | న్యూజిలాండ్ Xఅఫ్గానిస్థాన్ | గయానా | ఉ: 5.00 |
| | శ్రీలంక Xబంగ్లాదేశ్ | డల్లాస్ | ఉ: 6.00 |
| | నెదర్లాండ్స్ Xదక్షిణాఫ్రికా | న్యూయార్క్ | రా:8.00 |
| | ఆస్ట్రేలియాX ఇంగ్లండ్ | బార్బడోస్ | రా: 10.30 |
| జూన్ 9 | వెస్టిండీస్X ఉగాండా | గయానా | ఉ: 6.00 |
| | భారత్ Xపాకిస్థాన్ | న్యూయార్క్ | రా:8.00 |
| | ఒమన్ Xస్కాట్లాండ్ | అంటిగ్వా | రా: 10.30 |
| జూన్ 10 | దక్షిణాఫ్రికాX బంగ్లాదేశ్ | న్యూయార్క్ | రా:8.00 |
| జూన్ 11 | పాకిస్థాన్X కెనడా | న్యూయార్క్ | రా: 8.00 |
| జూన్ 12 | శ్రీలంకX నేపాల్ | ఫ్లోరిడా | ఉ: 5.00 |
| | ఆస్ట్రేలియా Xనమీబియా | అంటిగ్వా | ఉ:6.00 |
| | భారత్ X యూఎస్ఏ | న్యూయార్క్ | రా:8.00 |
| జూన్ 13 | వెస్టిండీస్ Xన్యూజిలాండ్ | తరౌబా | ఉ: 6.00 |
| | బంగ్లాదేశ్ Xనెదర్లాండ్స్ | సెయింట్ విన్సెంట్ | రా:8.00 |
| | ఇంగ్లండ్X ఒమన్ | అంటిగ్వా | అ.రా:12.30 |
| జూన్ 14 | అఫ్గానిస్థాన్X పపువా న్యుగినియా | తరౌబా | ఉ: 6.00 |
| | యూఎస్ఏ Xఐర్లాండ్ | ఫ్లోరిడా | రా: 8.00 |
| జూన్ 15 | దక్షిణాఫ్రికాX నేపాల్ | సెయింట్ విన్సెంట్ | ఉ: 5.00 |
| | న్యూజిలాండ్ Xఉగాండా | తరౌబా | ఉ: 6.00 |
| | భారత్X కెనడా | ఫ్లోరిడా | రా: 8.00 |
| | నమీబియాX ఇంగ్లండ్ | అంటిగ్వా | రా: 10.30 |
| జూన్ 16 | ఆస్ట్రేలియాX స్కాట్లాండ్ | సెయింట్ లూసియా | ఉ: 6.00 |
| | పాకిస్థాన్ Xఐర్లాండ్ | ఫ్లోరిడా | రా:8.00 |
| జూన్ 17 | బంగ్లాదేశ్X నేపాల్ | సెయింట్ విన్సెంట్ | ఉ: 5.00 |
| | శ్రీలంక Xనెదర్లాండ్స్ | సెయింట్ లుసియా | ఉ: 6.00 |
| | న్యూజిలాండ్Xపపువా న్యుగినియా | తరౌబా | రా: 8.00 |
| జూన్ 18 | వెస్టిండీస్X అఫ్గానిస్థాన్ | సెయింట్ లుసియా | ఉ: 6.00 |
| జూన్ 19 | ఏ2X డీ1 | అంటిగ్వా | రా: 8.00 |
| జూన్ 20 | బీ1X సీ2 | సెయింట్ లుసియా | ఉ: 6.00 |
| | సీ1 Xఏ1 | బార్బడోస్ | రా: 8.00 |
| జూన్ 21 | బీ2 Xడీ2 | అంటిగ్వా | ఉ: 6.00 |
| | బీ1 Xడీ1 | సెయింట్ లుసియా | రా: 8.00 |
| జూన్ 22 | ఏ2X సీ2 | బార్బడోస్ | ఉ: 6.00 |
| | ఏ1X డీ2 | అంటిగ్వా | రా: 8.00 |
| జూన్ 23 | సీ1 Xబీ2 | సెయింట్ విన్సెంట్ | ఉ: 6.00 |
| | ఏ2X బీ1 | బార్బడోస్ | రా: 8.00 |
| జూన్ 24 | సీ2X డీ1 | అంటిగ్వా | ఉ: 6.00 |
| | బీ2X ఏ1 | సెయింట్ లుసియా | రా: 8.00 |
| జూన్ 25 | సీ1X డీ2 | సెయింట్ విన్సెంట్ | ఉ: 6.00 |
| జూన్ 27 | తొలి సెమీఫైనల్ | తరౌబా | ఉ: 6.00 |
| | రెండో సెమీఫైనల్ | గయానా | రా: 8.00 |
| జూన్ 29 | ఫైనల్ | బార్బడోస్ | రా: 8.00 |

స్టార్‌స్పోర్ట్స్‌లో ప్రత్యక్ష ప్రసారం

# కూర్పుపై కసరత్తు

**నేడు భారత్, బంగ్లా వామప్ మ్యాచ్**

**టీ20 ప్రపంచకప్ సన్నాహాల్లో టీమ్‌ఇండియా**

**ప్రతిష్ఠాత్మక టీ20 ప్రపంచకప్ పోరుకు భారత్ సర్వశక్తులతో సిద్ధమైంది. ఈసారి ఎలాగైనా కప్ కొట్టాలన్న పట్టుదలతో ఉన్న రోహిత్‌సేన..అమెరికా గడ్డపై త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించేందుకు సమాయత్తమవుతున్నది. 13 ఏండ్లుగా ఊరిస్తూ వస్తున్న ఐసీసీ ట్రోఫీని దక్కించుకునేందుకు పక్కా ప్రణాళికతో బరిలోకి దిగబోతున్నది. ఐపీఎల్‌తో గత వారం వరకు బిజీగా గడిపిన భారత క్రికెటర్లు ఇక పొట్టి ప్రపంచకప్‌పై దృష్టి పెట్టారు. గతానికి భిన్నంగా ఈసారి 20 జట్లతో జరుగుతున్న మెగాటోర్నీలో సత్తాచాటేందుకు తహతహలాడుతున్నారు. అమెరికా వాతావరణ పరిస్థితులకు అలవాటు పడేందుకు బంగ్లాదేశ్‌తో వామప్ మ్యాచ్ ఆడబోతున్నారు. నేడు జరిగే పోరు ద్వారా టోర్నీకి ముందు సరైన కూర్పు కోసం టీమ్‌ఇండియా ఒక అంచనాకు వచ్చే అవకాశముంది.**

న్యూయార్క్: ఐసీసీ మెగాటోర్నీల్లో భారత్‌కు కప్ కలగానే మిగిలిపోతున్నది. మహేంద్ర సింగ్ ధోనీ సారథ్యంలో చివరిసారి 2013లో చాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమ్‌ఇండియా అప్పటి నుంచి ఇప్పటి వరకు మళ్లీ ఆ ఫీట్‌ను పునరావృతం చేయలేకపోయింది. నిరుడు సొంతగడ్డపై జరిగిన వన్డే ప్రపంచకప్‌లో ఫైనల్ చేరినా..ఆస్ట్రేలియా చేతిలో ఓటమితో రోహిత్‌సేన రన్నరప్‌తో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. దీంతో గత 11 ఏండ్లుగా ఐసీసీ ట్రోఫీ కోసం చకోరా పక్షిలా ఎదురుచూస్తున్న టీమ్‌ఇండియా ఈసారైనా తమ కలను సాకారం చేసుకునేందుకు పట్టుదలతో ఉన్నది. ఐపీఎల్‌లో మెరుపులు మెరిపించిన క్రికెటర్లు ఐసీసీ టోర్నీలోనూ సత్తాచాటాలన్న కసితో ఉన్నారు. బంగ్లాదేశ్‌తో శనివారం జరిగే ఏకైక వామప్ మ్యాచ్ ద్వారా భారత్ కూర్పుపై ఒక అంచనాకు రానుంది. జూన్ 5వ తేదీన ఐర్లాండ్‌తో జరిగే తమ తొలి మ్యాచ్ నాటికి జట్టు కూర్పుపై స్పష్టత కోసం టీమ్ మేనేజ్‌మెంట్ ప్రయత్నాలు చేస్తున్నది. ముఖ్యంగా రెండు అంశాలు భారత్‌కు ప్రధానంగా కనిపిస్తున్నాయి. ఓపెనింగ్ కాంబినేషన్‌తో పాటు రెండో పేసర్ ఎవరన్న దానిపై ఒక అంచనాకు వచ్చే అవకాశముంది.



### ఓపెనింగ్‌కు ఎవరు?

ఐపీఎల్‌లో రాజస్థాన్ రాయల్స్‌కు ఆడిన యశస్వి జైస్వాల్‌ను ఓపెనింగ్‌కు పంపడంపై మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నది. కెప్టెన్ రోహిత్‌శర్మకు జతగా జైస్వాల్‌ను పంపాలా లేక.. విరాట్‌కోహ్లీ, రోహిత్ ఓపెనర్లుగా వెలితే బాగుంటుందా అన్న ఆలోచనతో ఉంది. ఒకవేళ రోహిత్, కోహ్లీ ఓపెనింగ్‌కు వస్తే..మిడిలార్డర్‌లో పేస్ ఆల్‌రౌండర్ శివమ్‌దూబేకు లైన్‌క్లియర్ అవుతుంది. దీంతో దూబే రూపంలో అటు హార్డ్‌హిట్టింగ్ బ్యాటింగ్‌కు తోడు స్లోమీడియం పేస్ బౌలర్‌గా వాడుకునే చాన్స్ ఉంది. లేదు జైస్వాల్ జతగా రోహిత్ ఓపెనింగ్‌కు వస్తే..అప్పుడు తుది జట్టులో దూబేకు చోటు దక్కడం కష్టం అవుతుంది. ఐపీఎల్‌లో సిక్సర్ మెషీన్‌గా మెరుపులు మెరిపించిన దూబేనా లేక.. జైస్వాల్ వైపు మొగ్గు చూపుతారా అన్నది వామప్ మ్యాచ్‌లో తేలనుంది.

### బుమ్రా జతగా ఎవరు?

యార్కర్ స్పెషలిస్టు జస్‌ప్రీత్ బుమ్రాకు జతగా మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్‌సింగ్‌లో ఎవరిని తీసుకోవాలనేది ఇప్పుడు జట్టుకు తలనొప్పిగా మారింది. ఐపీఎల్‌లో సిరాజ్, అర్ష్‌దీప్ అంతగా ఆకట్టుకోలేకపోయారు. అయితే అమెరికాలో కొత్తగా తీసుకొచ్చిన 'డ్రాప్ ఇన్ పిచ్' ఎలా స్పందిస్తుంది అనేది వామప్ మ్యాచ్ ద్వారా అంచనాకు రావచ్చు. అయితే రెండో పేసర్‌గా సిరాజ్ కంటే అర్ష్‌దీప్ బెటర్ అని మాజీ క్రికెటర్ల అభిప్రాయపడుతున్నారు. ఈ పిచ్‌లపై వైవిధ్యం ప్రదర్శించే బౌలర్లకు వికెట్లు పడే అవకాశముందని వారు చెప్పుకొస్తున్నారు. పేసర్లకు తోడు స్పిన్నర్లు కీలకం అయ్యే అవకాశముంది. మొత్తంగా బంగ్లాతో వామప్ మ్యాచ్ ద్వారా భారత్ ఓ అంచనాకు రానుంది.


## సెమీస్‌లో గాయత్రి, త్రిసా జోడీ

**సింగపూర్ ఓపెన్ టోర్నీ**



సింగపూర్: సింగపూర్ ఓపెన్‌లో భారత యువ జోడీ గాయత్రి గోపీచంద్, త్రిసా జాలీ సంచలన విజయాల పరంపర దిగ్విజయంగా కొనసాగుతున్నది. అసలు ఎలాంటి అంచనాలు లేకుండా బరిలోకి దిగి గత పోరులో ప్రపంచ నంబర్2 జోడీని చిత్తుచేసిన గాయత్రి, త్రిసా అదే ప్రదర్శనను పునరావృతం చేశారు. శుక్రవారం జరిగిన మహిళల డబుల్స్ క్వార్టర్స్‌లో గాయత్రి, త్రిసా ద్వయం 18–21, 21–19, 24–22తో కొరియా జంట కిమ్ సోయంగ్, కాంగ్‌హీ యాంగ్‌పై అద్భుత విజయం సాధించింది. శనివారం జరిగే సెమీస్‌లో జపాన్‌కు చెందిన నమి మత్సుయమ, చిహారు షిదాతో తలపడుతుంది.

## రిషితకు టెన్నిస్ టైటిల్




హైదరాబాద్, ఆట ప్రతినిధి: ప్రిటోరియా(దక్షిణాఫ్రికా) వేదికగా జరిగిన ఐటీఎఫ్ వరల్డ్ టెన్నిస్ టూర్ జూనియర్–జె60 టోర్నీలో హైదరాబాద్ ప్లేయర్ రిషితారెడ్డి సత్తాచాటింది. శుక్రవారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో రిషిత 6–0, 6–1తో టాప్‌సీడ్ కైట్లిన్ రమ్దుత్‌పై విజయంతో టైటిల్ విజేతగా నిలిచింది. ఆది నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన రిషిత..ప్రత్యర్థిని వరుస సెట్లలో మట్టికరిపించి ట్రోఫీని సొంతం చేసుకుంది.



## నిశాంత్‌కు పారిస్ బెర్తు

బ్యాంకాక్: ప్రతిష్ఠాత్మక పారిస్ ఒలింపిక్స్‌లో భారత యువ బాక్సర్ నిషాంత్ దేవ్‌కు బెర్తు దక్కింది. దీని ద్వారా పారిస్‌కు అర్హత సాధించిన తొలి బాక్సర్‌గా నిశాంత్ నిలిచాడు. బాక్సింగ్ వరల్డ్ క్వాలిఫయర్స్‌లో శుక్రవారం జరిగిన 71కిలోల క్వార్టర్స్ బౌట్‌లో నిశాంత్ 5–0తో వాసిలె సెబోటరీ(మాల్డోవా)పై అద్భుత విజయం సాధించాడు. ఆది నుంచే తనదైన దూకుడు కనబరిచిన ఈ యువ బాక్సర్..ప్రత్యర్థిపై పదునైన పంచ్‌లతో విరుచుకుపడ్డాడు. మరోవైపు 51కిలోల ప్రిక్వార్టర్స్‌లో అమిత్ పంగల్ 5–0తో కిమ్ ఇన్‌క్యు(కొరియా)పై గెలువగా 57కిలోల క్వార్టర్స్‌లో సచిన్ సివాచ్ 4–1తో సామ్యుల్(ఫ్రాన్స్)పై విజయం సాధించాడు. మహిళల విభాగంలో అంకుశిత బొరో, అరుంధతి చౌదరీ, సంజీత్ ఓటమితో నిష్క్రమించారు.

## స్వియాటెక్ దూకుడు



పారిస్: ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నీలో డిఫెండింగ్ చాంపియన్ ఇగా స్వియాటెక్ వరుస విజయాల దూకుడు కొనసాగుతున్నది. గత మ్యాచ్‌లో ఒసాకాపై గెలిచి గట్టెక్కిన స్వియాటెక్ శుక్రవారం జరిగిన మహిళల సింగిల్స్ మూడో రౌండ్‌లో 6–4, 6–2తో మారియా బజ్‌కోవా(చెక్ రిపబ్లిక్)పై అలవోక విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన పోరులో టాప్‌సీడ్ స్వియాటెక్ పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. మ్యాచ్‌లో స్వియాటెక్ రెండు ఏస్‌లు కొడితే బజ్‌కోవా ఐదు ఏస్‌లతో ఆకట్టుకుంది. అయితే 34 విన్నర్లతో స్వియాటెక్ మ్యాచ్‌పై పట్టు సాధించగా, బజ్‌కోవా 17కు పరిమితమైంది. దీనికి తోడు 12సార్లు అనవసర తప్పిదాలకు పాల్పడటం చెక్ ప్లేయర్ కొంపముంచింది. మిగతా మ్యాచ్‌ల్లో జాబర్, కొకోగాఫ్ టోర్నీలో ముందంజ వేశారు. పురుషుల సింగిల్స్‌లో రుబ్లెవ్ పోరాటం ముగిసింది.

# లక్ష కిలోల బంగారం

**ఇంగ్లాండ్ నుంచి భారత్‌కు తరలించిన ఆర్బీఐ**



ముంబై, మే 31: ఇంగ్లాండ్ నుంచి 100 మెట్రిక్ టన్నుల బంగారాన్ని భారత్‌కు తీసుకొచ్చింది రిజర్వుబ్యాంక్. గడిచిన ఆర్థిక సంవత్సరంలో ఇంతటి విలువైన పుత్తడిని ఒకే ఏడాది తీసుకురావడం విశేషం. 1991 తర్వాత ఇంతటి స్థాయిలో బంగారాన్ని తరలించడం కూడా ఇదే తొలిసారి. ఆర్థిక సంక్షోభం కారణంగా గతంలో భారత్ పెద్ద ఎత్తున బంగారాన్ని విదేశాల్లో తనఖా పెట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంటంతో విదేశాల్లో తనఖా పెట్టిన బంగారాన్ని తిరిగి తీసుకోస్తున్నది రిజర్వు బ్యాంక్. దీంట్లోభాగంగా 2023–24లో ఇంత పెద్ద మొత్తంలో పుత్తడిని తీసుకొచ్చింది. అలాగే అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు భారీగా పెరుగుతుండటంతో గతేడాది కొత్తగా 27.46 మెట్రిక్ టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. దీంతో ప్రస్తుతం సెంట్రల్ బ్యాంక్ వద్ద 822 మెట్రిక్ టన్నుల బంగారం నిల్వలు ఉండగా, వీటిలో సగానికి పైగా 413.79 టన్నులు విదేశాల్లో నిల్వ ఉంచింది. గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రిజర్వు బ్యాంక్ విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. బ్యాంక్ ఆఫ్ ఇంగ్లాండ్‌లో చాలా దేశాలకు చెందిన కేంద్ర బ్యాంకులు తమ బంగారాన్ని నిల్వ చేస్తుంటాయి. ఇదే క్రమంలో భారత్ సైతం అక్కడ పెద్ద మొత్తంలో పసిడిని నిల్వవుంచింది. 2009లో అంతర్జాతీయ ద్రవ్యనిధి నుంచి కొనుగోలు చేసిన 200 టన్నుల బంగారాన్ని విదేశాల్లో ఉన్న సెంట్రల్ బ్యాంక్‌ల్లో దాచిపెట్టింది. మరోవైపు, బంగారం తీసుకు రావడం వల్ల భారత్‌కు ఒరిగేదేమి లేదని, దేశీయ ఆర్థిక వ్యవస్థలో ఎలాంటి మార్పులు జరిగే అవకాశాలు లేవని కాంగ్రెస్ ప్రతినిధి చిదంబరం విమర్శించారు.

# ఎస్టీపీపీలో కాలుష్యానికి చెక్



**రూ.700 కోట్లతో ఎఫ్‌జీడీ ప్లాంట్ నిర్మాణం**

హైదరాబాద్, మే 31 (నమస్తే తెలంగాణ): రాష్ర్టానికి వెలుగులు పంచుతున్న సింగరేణి సంస్థ.. కాలుష్య నివారణపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. విద్యుత్తు ఉత్పత్తి కోసం బొగ్గును మండించడం వల్ల వెలువడుతున్న సల్ఫర్ డయాక్సైడ్‌ను నియంత్రించేందుకు మంచిర్యాల మండలం జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ)లో రూ.700 కోట్లతో ఫ్లూ గ్యాస్ డీసల్ఫరైజేషన్ (ఎఫ్‌జీడీ) ప్లాంట్‌ను నిర్మిస్తున్నది. ఏడాదిన్నర నుంచి కొనసాగుతున్న ఈ పనులు ఇప్పటికే దాదాపు పూర్తి కావొచ్చాయి. డిసెంబర్‌లో ఎఫ్‌జీడీ ప్లాంట్‌ను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు సింగరేణి అధికారులు ప్రయత్నిస్తున్నారు. ప్రస్తుతం ఎస్టీపీపీలో 600 మెగావాట్ల సామర్థ్యం కలిగిన 2 యూనిట్లు ఉన్నాయి. వాటిలో విద్యుత్తు ఉత్పత్తి కోసం రోజూ దాదాపు 17 వేల టన్నుల బొగ్గును మండిస్తుండటంతో సల్ఫర్ డయాక్సైడ్, సల్ఫర్ మోనాక్సైడ్, కార్బన్ డయాక్సైడ్ లాంటి హానికర వాయువులు వెలువడుతున్నాయి. వీటి వల్ల ఆ చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు తీవ్రమైన ముప్పు పొంచి ఉండటంతో ఎఫ్‌జీడీని ఏర్పాటు చేస్తున్నారు.

### ఎఫ్‌జీడీలో ఏం చేస్తారంటే..

- సల్ఫర్ డయాక్సైడ్, సల్ఫర్ మోనాక్సైడ్ తదితర హానికర వాయువుల గాఢతను తగ్గించేందుకు లైమ్‌స్టోన్ తదితర ఖనిజాలతో రసాయనిక చర్య జరుపుతారు.
- ఈ ప్రక్రియలో వెలువడే జిప్సంను సిమెంట్ పరిశ్రమలకు విక్రయించి ఆదాయాన్ని సమకూర్చుకోవచ్చు.
- ఎఫ్‌డీజీ ద్వారా వెలువడే జిప్సం ధర టన్నుకు రూ.800–1000 వరకు ఉంటుందని అధికారులు చెప్తున్నారు.

### సెప్టెంబర్‌లో నైనీ బ్లాక్‌లో బొగ్గు ఉత్పత్తి

ఒడిశాలోని నైని బొగ్గు గనిలో ఉత్పత్తిని ప్రారంభించడానికి సింగరేణి సిద్ధమవుతున్నది. వచ్చే సెప్టెంబర్ నుంచి అందుబాటులోకి రానున్న ఈ బొగ్గు గనిలో ఏడాదికి 10 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి కానున్నది.

## 1,000 కోట్లతో మెదక్‌లో అరబిందో ప్లాంట్ విస్తరణ



హైదరాబాద్, మే 31: హైదరాబాద్‌కు చెందిన ఔషధ రంగ సంస్థ అరబిందో ఫార్మా.. మెదక్‌లోని తమ ప్లాంట్ విస్తరణ దిశగా అడుగులు వేస్తున్నది. బయోలాజిక్స్ తయారీ కాంట్రాక్ట్ కోసం ఫార్మా దిగ్గజం మెర్క్ షార్ప్ అండ్ ధోమ్ (ఎంఎస్‌డీ) సింగపూర్ ట్రేడింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌తో తమ అనుబంధ సంస్థ తేరానిమ్ బయోలాజిక్స్ మాస్టర్ సర్వీస్ అగ్రిమెంట్ చేసుకున్నట్టు శుక్రవారం అరబిందో వివరించింది. ఈ క్రమంలోనే రూ.1,000 కోట్ల పెట్టుబడులతో మెదక్ ప్లాంట్‌ను విస్తరిస్తున్నారు. ఏటా 25–30 మిలియన్ల వయల్స్ ఉత్పాదక సామర్థ్యంతో కొత్త ఉత్పాదక కేంద్రం ఏర్పాటు కానున్నట్టు అరబిందో రెగ్యులేటరీలకు తెలిపింది. కాగా, ఈ ప్లాంట్ నుంచి ఆయా ఉత్పత్తులను తయారుచేసి ఎంఎస్‌డీకి తేరానిమ్ సరఫరా చేయనున్నది.




Printed and Published by **Damodar Rao Divakonda**, on behalf of Telangana Publications Pvt Ltd, Printed at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Published at Telangana Publications Pvt. Ltd, S.No.863/A, 863/C, Nustulapur, Opp: Grampanchayat Office, Timmapur Mandal, Dist: Karimnagar - 505 481, Telangana State. Editor: **Thigulla Krishna Murthy.** Toll Free: 1800 425 3666. RNI No. TELTEL/2011/38229.